


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట
ఆదివారం 27, జూలై 2025 పేజీలు - 8


# స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధం

- రైతుల చుట్టే స్థానిక సమరం
- గ్రామాల్లో మెజార్టీ ఓటర్లు అన్నదాతలే
- లోకల్ పోరులో గెలిపే లక్ష్యంగా ముందస్తు చర్యలు
- రైతులను మచ్చిక చేసుకునే పనిలో నిమగ్నమైన పార్టీలు




నల్గొండ జిల్లా బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ఏ క్షణంలోనైనా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో గ్రామాల్లో అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలకు సిద్ధమయ్యాయి. ప్రభుత్వం ముందుగా జెడ్పిటిసి, ఎంపీటీసీల స్థానాలను ఖరారు చేసిన విషయం తెలిసిందే. త్వరలోనే స్థానిక సంస్థల షెడ్యూల్ విడుదల చేయనున్న నేపథ్యంలో ప్రభుత్వం జిల్లాల వారీగా స్థానాలను ఖరారు చేసి జాబితాను విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి జిల్లా అధికారులకు ఆదేశాలు సైతం అందినట్లు తెలిసింది. మొదటగా జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల అనంతరం, గ్రామపంచాయతీ ఎన్నికలు కూడా నిర్వహించనున్నారు. నల్గొండ జిల్లాలో 33 జెడ్పిటిసి, 353 ఎంపీటీసీ స్థానాలు కాగా 869గ్రామపంచాయతీలు, 7,494 వార్డులు ఉండగా ఓటర్లు 10,53,920 లక్షల మంది ఉన్నారు. ఫిబ్రవరిలోనే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తారన్న సంకేతాలతో అప్పట్లో ఎన్నికల కమిషన్ సూచనలతో పంచాయతీరాజ్ శాఖ మండలాన్ని యూనిట్గా తీసుకొని ఓటరు జాబితాను సిద్ధం చేసింది. జిల్లాలో మొత్తం 869 గ్రామపంచాయతీలు ఉన్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు ఈ నెల చివరిలో లేదా వచ్చేనెల మొదటి వారంలో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అయితే మొదలు ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. ఎన్నికల కమిషన్ కూడా ఐదు దఫాలుగా ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. అదేవిధంగా ప్రభుత్వం రిజర్వేషన్లు ప్రకటించి వివరాల అందిస్తే వెంటనే ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ కూడా సిద్ధంగా ఉంది. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం జడ్పిటిసి, ఎంపీటీసీ స్థానాల లెక్కలు తేల్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వానికి శాసనసభ తీసుకున్న నిర్ణయాన్ని ఆమోదించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం కోరిన విషయం తెలిసింది. కానీ ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకోకపోవడంతో ఆర్డినెన్స్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఉ దేశంతో ప్రభుత్వం ఆర్డినెన్ కోసం ప్రతిపాదనలను రాష్ట్ర గవర్నర్ కు పంపించింది. ప్రభుత్వం పంపిన ఫైల్ ను గవర్నర్ ఆమోదిస్తూ సంతకం చేస్తే రిజర్వేషన్లపై కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వం కూడా గవర్నర్ నిర్ణయం కోసం చూస్తున్నారు. అయితే గ్రామాల్లో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి పార్టీలు నియోజకవర్గాలలో నేతల కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. రాజకీయ పార్టీలకు సవాలుగా ఈ స్థానిక ఎన్నికలు మిగతా 3లో



# సబ్సిడీ యూరియాను ఇతర పనులకు వాడితే క్రిమినల్ కేసులు

చిట్యాల, మేజర్న్యూస్ : సబ్సిడీ యూరియాను వ్యవసాయ పనులకు కాకుండా ఇతర పనులకు వాడినట్లయితే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్లు హెచ్చరించారు. శనివారం జిల్లా కలెక్టర్, ఎస్పీలు హైదరాబాద్-విజయవాడ రహదారిపై వెలిమినేడ్ వద్ద ఉన్న యాడ్ బ్లూ, డిఇఎఫ్ సేల్ కౌంటర్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ డిఇఎఫ్ లో కలుపుతున్న యూరియా ఎలా వస్తుందో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ సబ్సిడీ యూరియాను వ్యవసాయ పనులకు మాత్రమే వాడాలని, అలా కాకుండా ఇతర పనులకు వాడవద్దని, ఇండస్ట్రీలకు ఇండస్ట్రీ యూరియానే వాడాలని అన్నారు. జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు సేవ కేంద్రాల ద్వారా అమ్ముతున్న ఎరువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా ఎరువులను ప్రత్యేకించి యూరియాను దారి మళ్లిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ సబ్సిడీ యూరియాను రైతులు మాత్రమే వాడాలని, అలా కాకుండా పరిశ్రమలకు మళ్లించకూడదని, ఏదైనా పరిశ్రమ సబ్సిడీ యూరియాను వాడితే చట్ట పరంగా క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూరియాను వాడే అనుమానాస్పద ఇండస్ట్రీలన్నింటిపై పూర్తిస్థాయిలో మిగతా 3లో

# పాఠశాలల్లో ఆహ్లాదకర వాతావరణం కల్పించాలి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు బాగా చదువుతున్నారు : జిల్లా కలెక్టర్



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్న్యూస్ ః పాఠశాలల్లో ఆహ్లాదకర వాతావరణం సృష్టిస్తే విద్యార్థుల ఆలోచనలు మెరుగ్గా ఉంటాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్లాల్ పవార్ సూచించారు. శనివారం ఆత్మకూర్(ఎస్) మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ, తహశీల్దార్, కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయంలను సందర్శించారు. మొదట జడ్పిహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి అక్కడ వేసిన రంగులు, గోడలపై చిత్రాలు, పాఠశాల పర్యావరణాన్ని పరిశీలించి అభినందనలు తెలిపారు. విద్యార్థులకు మెరుగైన శిక్షణ, సృజనాత్మక మిగతా 3లో

# న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

- కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్లో భాగస్వాములు కండి
- కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ : పొన్నం అశోక్ గౌడ్
- కాంగ్రెస్ కార్యకర్తలకు లీగల్ సెల్ న్యాయ సహాయం అందించాలి
- నల్గొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి



నల్లగొండ ప్రతినిధి, మేజర్న్యూస్ : న్యాయవాదులు కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్లో భాగస్వాములు కావాలని కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ కోరారు. న్యావాదుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. శనివారం జిల్లా కేంద్రలోని రెవెన్యూ అతిథి గృహంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు నాంపల్లి నరసింహా అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన ముఖ్య పాల్గొని మాట్లాడుతూ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా పదవులు పొందిన న్యాయవాదులు పార్టీ కార్యకర్తలకు తప్పనిసరిగా న్యాయ సహాయ సేవలు అందించాలని కోరారు. పదవి పూర్తయిన తర్వాత పార్టీని విస్మరించడం సరైన విధానం కాదన్నారు. అదేవిధంగా పార్టీలో పని చేసిన న్యాయవాదులకే పార్టీ పరంగా వచ్చే పదవులలో అవకాశం కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. త్వరలో జరగబోయే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో అడ్వకేట్ ప్రొటెక్షన్, వెల్ఫేర్ బిల్లు పాస్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. న్యాయవాదులంతా హర్షించదగ్గ విషయమన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాల నుంచి న్యాయవాదులు పనిచేస్తున్నారని, పార్టీ అధికారంలోకి రావడంలో న్యాయవాదుల పాత్ర కూడా ఎంతో ఉందని తెలిపారు. న్యాయవాద వృత్తిలో ఎన్నో కష్టనష్టాలు ఉన్నాయని, వారి సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గం చూపుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంత పరంగా చేస్తున్న కార్యక్రమాలన్నింటికీ న్యాయవాదులంతా మద్దతుగా ఉన్నారని చెప్పారు. న్యాయ వాదుల రక్షణకు ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. అనంతరం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సహకారంతో పిపీలు అయిన వారు, పార్టీ కార్యకర్తలకు సమస్యలు వచ్చినప్పుడు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టులలో పార్టీ పరంగా మిగతా 3లో

ఘనంగా లిటిల్ చాంపియన్ స్కూల్లో

# ప్రీ ప్రైమరి విద్యార్థులకు రెడ్ కలర్ డే




గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : శనివారం గుర్రంపోడ్ మండల కేంద్రంలోని లిటిల్ చాంపియన్స్ స్కూల్‌లో ప్రీ ప్రైమరి విద్యార్థులకు రెడ్ కలర్ డే ఘనంగా నిర్వహించారు. చిన్నారులందరు రెడ్ కలర్ దుస్తులు ధరించి అలరించారు. వివిధ రకాల రెడ్ కలర్ వస్తువులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ ఈ రోజు మా పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు రెడ్ కలర్ డే జరుపడం చాలా సంతోషంగా ఉంది. మా పాఠశాలలో చిన్నారులకు యాక్టివిటీ ఆధారిత విద్యను అందిస్తున్నాము, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను గ్రామీణ ప్రాంతంలో అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సహకరిస్తున్న తల్లిదండ్రులకు ధన్యవాదములు తెలిజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు కడారి స్వామి, బండారు ఉపేందర్, నవీన్, నరేష్, పిల్లి పరిమళ, చంద్రకళ, రమాదేవి జిన్ని, సుబ్బి, జ్యోత్స్న, అఖిల, హసీనా, సోనాలి, జ్యోతి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# హీరోయిన్ రాశికి సీన్ వివరిస్తున్న దర్శకుడు వెంకట్





మర్రిగూడ, మేజర్‌న్యూస్ : గ్రామీణ రాజకీయాల నేపథ్యంలో తెరకెక్కుతున్న గ్రామపంచాయతీ సినిమాకి సంబంధించిన మూడో షెడ్యూల్ శివన్నగూడ ప్రాజెక్టు ముంపు గ్రామాల్లో ఒకటైన వెంకేపల్లి పరిసర ప్రాంతాల్లో రూపుదిద్దుకుంటుంది. దర్శకుడు సురిగి వెంకట్ శరణ్ గౌడ్ హీరో ప్రశాంత్ హీరోయిన దివిజ ప్రభాకర్ లపై పలు సీన్లను చిత్రీకరించారు. సీనియర్ కథానాయకి ఒకప్పుడు కుర్రకారుల కలల రాణి అందాల తార రాశి గ్రామపంచాయతీ సినిమాలో కీలక పాత్ర చేస్తుండడం విశేషం. మూవీకి సంబంధించిన కీలక సన్నివేశాలు వెంకేపల్లి, చర్లగూడ పరిసర ప్రాంతాల్లో చిత్ర బృందం భారీ సెట్టింగులను ఏర్పాటు చేశారు. అనంతరం డైరెక్టర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చదువుకున్న యువత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తే జరిగే పరిణామాలు పెత్తందారులను ఎదిరించి యువత గ్రామ ప్రజలను చైతన్య పరుస్తూ ఎన్నికల్లో ఎలా విజయం సాధిస్తారనే కథాంశంతో సినిమా రూపొందుతుందని ఆయన తెలిపారు. శ్రీకర స్టూడియో బ్యానర్ పై ప్రియతమ్, కో ప్రొడ్యూసర్ శ్రీధర్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాలో, కో- యాక్టర్ నర్సిరెడ్డి, చిత్రం శ్రీను, పెంట్యాల అశ్విని, డిఓపిగా భాస్కర్ చరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. దర్శకుడు సురిగి వెంకట్ పోరాటాల జిల్లా నల్లగొండకు చెందిన వ్యక్తి కావడంతో చుట్టుపక్క మండలం ప్రజలు సినిమా షూటింగ్ నీ ఆసక్తిగా వీక్షించారు.

ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో

# కార్పొరేట్ స్థాయి విద్యను అందించడం అభినందనీయం

**- లైన్స్ క్లబ్ నల్లగొండ జిల్లా గవర్నర్ మదన్ మోహన్ రేపాల**

**- నల్లగొండ క్లబ్ ఆఫ్ ఎలైట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మెటీరియల్ అందజేత**







మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్యను అందించడం అభినందనీయం అని లైన్స్ క్లబ్ నల్లగొండ జిల్లా గవర్నర్ మదన్ మోహన్ రేపాల అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు లైన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఎలైట్ ఆధ్వర్యంలో పాఠశాలలో చదువుతున్న 200 మంది విద్యార్థులకు సుమారు రూ. 1,00,000ల విలువగల షూ, టై, బెల్ట్, బ్యాడ్జి, ఐడీ కార్డులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ భిక్షం గౌడ్ తో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు మా లైన్స్ క్లబ్ లు చేయూత నిస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వందల క్లబ్‌లు ఉన్నాయని వాటి అన్నింటిని వాడుకొని ముందుకు పోవాలన్నారు. ఇక్కడ పని చేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకరి బిక్షం గౌడ్ వేలాది మంది ఉపాధ్యాయులకు సేవ చేసే నాయకుడు అని, అదే పట్టుదలతో ఒక ప్రభుత్వ చిన్న బడిలో 200 మంది విద్యార్థులను చేర్పించి అందరికీ ఆదర్శ ప్రాయుడు అయ్యాడని కొనియాడారు. అదే విధంగా పట్టుదలతో చదివే విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా సుమారు 167 స్కూల్‌లలో యువ వికాస్ కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేసి విద్యార్దులు పక్కదోవ పట్టకుండా నిష్ణాతుల చేత మోటివేషన్ క్లాసెస్ ఇప్పిస్తున్నాం తెలిపారు. నల్లగొండ, ఖమ్మం జిల్లాలో వందల క్లబ్‌లు ఉన్నాయని అందులో సేవారంగంలో నల్లగొండ క్లబ్ ఆఫ్ ఎలైట్ ముందు వరసలో ఉందన్నారు. అనునిత్యం తమ సహకారం అందిస్తున్న లయన్ ఇంద్రారెడ్డి ఇంద్రకంటిని రవికుమార్ ఉప్పలని, అలాగే క్లబ్ పిఎస్‌టిలు కిరణ్ కుమార్ సాధు, శ్రీనివాస్ రెడ్డి పోతినేని, రామకృష్ణ యశబోయినలను అభినందించారు. అనంతరం మండల విద్యాధికారి తలమల్ల మల్లేశం మాట్లాడుతూ ఎంపీపీఎస్ మునుగోడు నల్లగొండ జిల్లాకు ఒక ఐకాన్‌గా మారిందన్నారు. ఇక్కడ పని చేస్తున్న 5 గురు టీచర్స్ నబూతో నా భవిష్యత్ అన్న చందంగా ఉన్నారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు మునుగోడు మండల అధ్యక్ష కార్యదర్శులు యూసఫ్ పాషా, మేకల అన్నేపురెడ్డి, రాష్ట్ర నాయకులు వెంకన్న గౌడ్, కళావతి, లయన్ అద్దంకి సునీల్, ఎలైట్ సభ్యులు మల్యాల మల్లయ్య, గోవిందరెడ్డి, బోయపల్లి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, రాంరెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**- ఘటుప్పల్ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రావుల యల్లప్ప**

**- స్థానిక సంస్థల ఎన్నికల మండల కార్యశాల సమావేశం**



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రతి గ్రామంలో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలనీ ఘటుప్పల్ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రావుల యల్లప్ప కోరారు. శనివారం మునుగోడు నియోజకవర్గం గట్టుప్పల మండలం కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల మండల కార్యశాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగుర వేసే విధంగా కార్యోనుముఖలయి సిద్ధంగా ఉండాలన్నారు. బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. అనంతరం మండల ఎన్నికల ప్రభారి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కంచర్ల గోవర్ధన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో గ్రామ స్థాయిలో బీజేపీ పార్టీ గెలుపు కోసం నాయకులు, ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కన్వీనర్ చిలివేరు దుర్గయ్య, ఓబీసీ ఉపాధ్యక్షులు కంపే దుర్గయ్య, ప్రధాన కార్యదర్శులు నాగులగాని శ్రీనివాసులు, ఇడం రాజు ఉపాధ్యక్షులు జంపాల సుధాకర్ సీనియర్ నాయకులు రాపోలు మార్కండేయ, నర్రా పరమేశ, జెల్ల విష్ణు, మండల పదాదికారులు, శక్తి కేంద్ర ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరి నాట్లతో నిరసన

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో మోత్కూరు - రాజన్నగూడెం ప్రధాన రోడ్డు పై అసంపూర్తిగా వదిలేసిన రోడ్డును పూర్తిచేయాలని బిఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్వర్యంలో రోడ్డు పై వరి నాట్లు వేసి రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జంగ శ్రీను, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ శాసన సభ్యులు గాదరి కిశోర్ కుమార్ ఆధ్వర్యంలో 5 కోట్ల 80 లక్షలతో పనులు ప్రారంభించడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అదే రోడ్డుకు స్థానిక ఎమ్మెల్యే మరల శంకుస్థాపన చేశారన్నారు. శంకుస్థాపన చేసి 18 నెలలు గడుస్తున్న అట్టి రోడ్డు నిర్మాణం అతి,గతి లేకుండా పోయిందని వాపోయారు. నిత్యం వందలాది వాహనాలు ఈ రోడ్డు పై ప్రయాణించడం తో ప్రయాణికులు తీవ్ర అవస్థల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇట్టి రోడ్డు ను తక్షణమే నిర్మించాలని డిమాండ్ చేశారు. లేని యెడల దశల వారీగా బిఆర్ఎస్ పార్టీ ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, సీనియర్ నాయకులు మంచె గోవర్ధన్, పురుగుల మల్లయ్య,యువజన నాయకులు కూరెళ్ళ పరమేష్, మొరిగాల శ్రీను, చొల్లేటి నరేష్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జిట్ట సాయికుమార్, నాయకులు నకిరేకంటి శ్రీను, అన్నందాసు విద్యాసాగర్, అమరేందర్, చేతరాశి వెంకన్న, కూరెళ్ళ రమేష్, బందెల శ్రీను, ఎండి యూసఫ్, అన్నందాసు మత్స్యగిరి, కడియం స్వామి, భాషబోయిన భిక్షం, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## నల్లగొండ డిఎంహెచ్ఓ శ్రీనివాస్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : వీటినగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నల్గొండ డిఎం అండ్ హెచ్ఓ పుట్ల శ్రీనివాస్ ఆకస్మికంగా సందర్శించి, ఓపీ, ఫార్మసీ, ల్యాబ్ రిజిస్టర్‌లు, సీజనల్ వ్యాధులకు అవసరమైన ఇతర మందుల లభ్యతను పరిశీలించారు. డెంగ్యూ, మలేరియా కోసం అందుబాటులో ఉన్న ఆర్‌డిటి కిట్ల నిల్వలను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి అని,గ్రామాలలో దోమలు పెరగకుండా పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు. ఆయుర్వేద డిస్పెన్సరీ ఓపీ రిజిస్టర్లు, మందులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.వంశీకృష్ణ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కరెంట్ షాక్‌తో పాడి గేదె మృతి



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండల కేంద్రంలో శనివారం జరిగింది. బాధిత రైతు బిచ్చల ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగానే తన పాడి గేదెను మేతకు మేపడానికి వెళ్లే క్రమంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం పక్కన ఉన్న ట్రాన్స్ఫారం వద్ద ఉన్న పచ్చగడ్డిని మేస్తుండగా కరెంటు షాక్‌తో పాడి గేదే అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. రోజు సుమారు 6 లీటర్లు పాలిచ్చే లక్ష రూపాయల విలువగానే పాడి గేదే మృతి చెందడంతో బాధిత కుటుంబం కన్నీటి పర్యంతమయ్యారు. తమ జీవనోపాధి దెబ్బతిందని, బాధిత కుటుంబాన్ని విద్యుత్ శాఖ అధికారులు, ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు. కరెంటు స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద రక్షణ కోసం తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

మారాయి. కాంగ్రెస్, టిఆర్ఎస్ బలంగా ఉన్నప్పటికీ బీజేపీ కూడా బలపడుతుండడంతో ఈ ఎన్నికలపై రాజకీయ ఆసక్తి నెలకొంది. స్థానిక ఎన్నికలు రైతుల చుట్టూ తిరుగుతున్నాయి. జిల్లాలో ఏ గ్రామంలోనైనా స్థానిక ఎన్నికల సందడి కనిపిస్తుంది. కాబోయే జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎవరు అనేదానిపై ఇప్పటినుండి రాజకీయ ప్రధాన పార్టీలు మల్లు గులాలు పడుతున్నాయి. నల్గొండ జిల్లాలో స్థానిక ఎన్నికలలు ఆశావాహులు మాత్రం అప్పుడే గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలు పెట్టినట్లు కనిపిస్తుంది. జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్ల అభ్యర్థుల కోసం అధికార, ప్రతిపక్ష పార్టీలు అభ్యర్థుల ఎంపిక వేటలో ఉన్నట్లు గ్రామాలలో హడావుడి మొదలైంది. జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల అనంతరం గ్రామపంచాయతీ వార్డు మెంబర్ల ఎన్నికలు ఉంటాయని ప్రభుత్వం చెప్తుంది. అయినప్పటికీ అన్ని గ్రామాలలో ఎన్నికల సందడి కనిపిస్తుంది. ఎన్నికల కమిషనర్ నోటిఫికేషన్ ఈనెల చివర లేదా ఆగస్టు రెండో వారంలో నోటిఫికేషన్ రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# సబ్సిడీ యూరియాను ఇతర పనులకు వాడితే క్రిమినల్ కేసులు

(మొదటిపేజీ తరువాయి)

తనిఖీ చేసి ఇండస్ట్రియల్ యూరియా కాకుండా, సబ్సిడీ యూరియాను వాడినట్లయితే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎరువుల విషయంలో జిల్లా వ్యాప్తంగా పోలీసు నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారని, అంతేకాక చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, ఎస్పీలు సంయుక్తంగా చిట్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలోని ఎరువుల స్టాకును పరిశీలించారు. రికార్డులన్నిటిని సక్రమంగా నిర్వహించాలని, ఎట్టి పరిస్థితులలో ఎరువులు దుర్వినియోగం కారాదని, ఒకవేళ అలా జరిగితే సంబంధిత సీఈఓ లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి వెంట నల్గొండ ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి, చిట్యాల తహసిల్దార్ కృష్ణ నాయక్, వ్యవసాయ అధికారి గిరిబాబు ఉన్నారు.

# పాఠశాలల్లో ఆహ్లాదకర వాతావరణం కల్పించాలి

(మొదటిపేజీ తరువాయి)

వాతావరణం అందించడానికి ఉపాధ్యాయులు చేస్తున్న ప్రయత్నాలను ఆయన ప్రశంసించారు.

***ప్రాథమిక పాఠశాల..***

ప్రాథమిక పాఠశాలకు వెళ్ళిన కలెక్టర్ 5వ తరగతి విద్యార్థులతో చ్కకగా మమేకమై ఇంగ్లీషు పాఠాన్ని చదివించారు. విద్యార్థుల ప్రతిభను అభినందించి వారు అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో సమాధానాలు ఇవ్వడం గమనించి సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థుల నోట్స్ కూడా పరిశీలించి మెచ్చుకున్నారు. అనంతరం 5వ తరగతి విద్యార్థులకు నోటుబుక్స్, పెన్నులు అందజేశారు.

***అంగన్‌వాడీ కేంద్రం...***

తదుపరి స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని కూడా సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. శరీర భాగాలు బొమ్మ చూపెట్టి ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలు ఎక్కువగా వచ్చేలా చూసుకోవాలని కలెక్టర్ తెలుపగా వర్షం వల్ల రాలేదని కలెక్టర్‌కి వివరించారు.

***కస్తూర్బా గాంధీ...***

అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను కలెక్టర్ సందర్శించి వంట గదిలోని టమాట, ఇతర కూరగాయలను పరిశీలించి టమాట బాగాలేకపోవడంతో వెనక్కి పంపించారు. ప్రభుత్వ హాస్టల్‌లో కూరగాయలు, పాలు, వంట సామాగ్రి విషయంలో నాణ్యమైనవి ఉపయోగించాలని తెలిపారు. పదవ తరగతిలో జరుగుతున్న పిఈటి డిజిటల్ క్లాస్‌ని సందర్శించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. సిసి కెమెరాలు పని చేస్తున్నాయా అని ఎస్ఓని అడిగి తెలుసుకున్నారు.

***తహశీల్దార్ కార్యాలయంలో...***

భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన అర్జీలపై అధికారులతో తహశీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అర్జీలకి సంబంధించిన ఫైల్స్ పరిశీలించారు. అలాగే నోటీసులు త్వరగా జారీ చేసి క్షేత్రస్థాయిలో పర్యటన చేయాలని ఆదేశించారు. మొత్తం 3983 అర్జీలను స్వీకరించామని, 1810 అర్జిదారులకి నోటీసులు ఇవ్వటం జరిగిందని కలెక్టర్‌కి తహశీల్దార్ వివరించారు.

***వనమహోత్సవం..***

వన మహోత్సవంలో భాగంగా తుమ్మలపెన్‌పహాడ్ క్రాస్ రోడ్డు నందు అవెన్యూ ప్లాంటేషన్‌లో పాల్గొని కలెక్టర్ మొక్క నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, నీరు పోసి కాపాడాలని కోరారు.

***వ్యవసాయ అధికారులతో...***

వర్షాకాలం మొదలు అయినందున వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకి సలహాలు, సూచనలు ఇవ్వాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. డిఏపి, యూరియా నిలువలు కావాల్సినంత ఉన్నాయని దీనిపై వ్యవసాయ అధికారులు రోజువారి నివేధికలు అందించటం జరుగుతుందన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో దోమల ద్వారా, నీరు కాలుష్యం అవ్వటం ద్వారా జ్వరాలు వస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఏఎన్ఎంలు, ఆశ వర్కర్స్, పిహెచ్‌సి డాక్టర్లు ప్రజలకి ప్రభుత్వ హాస్పటల్‌లో మెరుగైన ప్రసూతి సేవలు అందుతున్నాయని ప్రజలకి నమ్మకం కల్పించాలన్నారు. అలాగే సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇచ్చేలా చూడాలని తెలిపారు. అధికారులందరు క్షేత్రస్థాయిలో పర్యటిస్తే ప్రజాసమస్యలు తెలుస్తాయని వెంటనే పరిష్కరించి ప్రజలకి మెరుగైన సేవలు అందించవచ్చని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ నాయక్, తహశీల్దార్ అమీన్‌సింగ్, ఎంపిడిఓ మహ్మద్ హసీం, ఎంఈఓ ధారాసింగ్, జడ్‌పిహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రవణ్ కుమార్, ప్రాథమిక పాఠశాల హెడ్‌మాస్టర్ వనజ, ఆర్‌ఐలు ప్రదీప్, స్వప్న, ఇతర ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

(మొదటిపేజీ తరువాయి)

పదవి వచ్చినంత సేపు పార్టీలో ఉండి ఆ తర్వాత పార్టీని, కార్యకర్తలను పట్టించుకోకపోవడం సరైన విధానం కాదని సూచించారు. పార్టీ కార్యకర్తలు కోర్టు కేసులు ఎదుర్కొంటున్నప్పుడు వారికి న్యాయ సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి, పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు, న్యాయవాది నాంపల్లి భాగ్య, ఏజీపీలు శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, వీరయ్య, న్యాయవాదులు నామిరెడ్డి మోహన్ రెడ్డి,మెమీన్ రోషన్ జమీర్,ఉమా శంకర్, మేడ మోహన్ రెడ్డి, నఫీస్ ఫాతిమా, చక్రవర్తి, పాశం నరేష్ రెడ్డి, మామిడి శ్రీను, వెంకటేశ్వర్ రెడ్డి, ఈ.దేవా, బిక్షపతి గౌడ్, రాజకుమార్, పొన్నం రవీందర్, రత్నారెడ్డి, లుక్మాన్ అలీ, నజీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు. గత 5 రోజులు గా కురుస్తున్న వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరదలు వస్తున్నందున పశువుల, కాపరులు, రైతులు, కూలీలు, ఇతరు లెవరు అటు వైపు వెళ్ళొద్దన్నారు. మత్స్య కారులు చేపల వేటకు వెళ్ళవద్దన్నారు. వర్షం కురుస్తున్న సమయంలో చెట్ల క్రింద నిలబడవద్దని, విద్యుత్ స్తంభాలను పట్టుకోవద్దని, సూచించారు. వ్యవసాయ రైతులు ముందు జాగ్రత్తలు తీసుకోకుండా, వ్యవసాయ స్టార్టర్ డబ్బులు, కేబుల్, సర్వీస్ వైర్లు ముట్టు కోవద్దని చెప్పారు. ప్రజలు శిథిల మైన ఇళ్లలో ఉండొద్దన్నారు. ఎక్కడ ప్రమాదం జరిగినా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో లేదా100 నెంబర్ కు గానీ, సమాచారం ఇవ్వాలని సూచించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని స్థానంలో

# బిజెపి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## గోలి ప్రభాకర్

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ సమావేశం బీజేపీ మండల అధ్యక్షులు మామిడి వినోద్ కుమార్ అధ్యక్షతన మండల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకు బిజెపి ఎస్సీ మోర్చ మాజీ జిల్లా అధ్యక్షులు స్థానిక సంస్థల మండల ఎన్నికల ఇంచార్జి గోలి ప్రభాకర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని ఎంపిటిసి స్థానాలను, జెడ్పిటిసి స్థానంను బిజెపి గెలుపే లక్ష్యంగా అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం బిజెపి అని, కాంగ్రెస్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అని ప్రజలను మోసం చేస్తుంది అని అందులో నుండి ముస్లింలను తొలగించినప్పుడే నిజమైన బీసీలకు న్యాయం జరుగుతుంది అని ప్రతి కార్యకర్త ఈ విషయాలను ఇంటింటికి తిరుగుతూ తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామ గ్రామాన ప్రతి గడపకు చేరవేయాలని ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కన్వీనర్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ముసుగు పృధ్వీ, మండల ప్రధాన కార్యదర్శి జినుకల వెంకటేష్, ఓబీసీ మోర్చా జిల్లా సెక్రటరీ ఐతరాజు నాగరాజు, మండల సీనియర్ నాయకులు తెలుకుంట్ల రవి, మండల ఉపాధ్యక్షులు గోగుల రవి, మంటిపల్లి శేఖర్, వెంకటాపురం శ్రీను, కసర్ల నరేష్, బొడ్డుపల్లి ప్రవీణ్, సిలివేరు కిరణ్, చంద్రమౌళి, గిరి పర్శరాములు, వద్దెగోని మని, మట్టిపల్లి లింగయ్య,నాయిని వెంకట్ రెడ్డి, తవిటి నాగరాజు, మామిడి నాగరాజు, నేతల భారత్, శంకర్, యాదగిరి పాల్గొన్నారు.



### వన మహోత్సవం కార్యక్రమానికి

## మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉంచాలి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో నర్సరీలోని మొక్కలను పెన్‌పహాడ్ ఎంపీడీవో ఏ.జానయ్య పరిశీలించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమం వరకు నర్సరీలలో మొక్కలను ప్రజలకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉంచాలని ఆయన అన్నారు. ప్రజలు ఇండ్ల ముందు ఇంటి ఆవరణలో ప్రతి ఒక్కరూ తమవంతుగా పచ్చని చెట్లను నాటి పెంచాలన్నారు కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి స్వప్న పాల్గొన్నారు.

## కార్యకర్తల మరణం బీజేపీకి తీరని లోటు

### - కాసాల జనార్దన్ రెడ్డి



చండూరు, మేజర్‌న్యూస్ : ఇటీవల తుమ్మలపల్లి గ్రామంలో మరణించిన బీజేపీ కార్యకర్తలు కాశమల్ల రాములు, దాసరి శ్రీను కుటుంబాలని పరామర్శించి, ఒక్కో కుటుంబానికి ఒక క్వింటాలు బియ్యం చొప్పున అందించి వారి కుటుంబ సభ్యులకు బీజేపీ నాయకులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని హామీ ఇచ్చిన బిజెపి మునుగోడు అసెంబ్లీ కో కన్వీనర్ లికాసాల జనార్దన్ .కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఆవుల అశోక్ యాదవ్, జిల్లా నాయకులు మాదగోని నాగార్జున, తుమ్మలపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాంరెడ్డి జన్మదిన వేడుకలు

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకుడు చీదేళ్ల మాజీ సర్పంచ్ కాకతీయ గ్రూప్ విద్యాసంస్థల చైర్మన్ పోరెడ్డి సీతారాం రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం పెన్‌పహాడ్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించినారు. పార్టీ రాష్ట్ర నాయకుడు బసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసినారు. అనంతరం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటుబుక్కు పెన్నులు క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. అనంతరం కాసరబాద్ రోడ్డులో ఉన్న అపూర్వ అందుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం, సింగిల్ విండో చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకి రామ్‌రెడ్డి, జూలకంటి వెంకట్ రెడ్డి, బిట్టు నాగేశ్వరరావు, అనంతుల శ్రీనివాస్, దంతాల వెంకటేశ్వర్లు, పొదిల నాగార్జున, సర్పంచ్ శ్రీనివాస రెడ్డి, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## కడుపు కొడితే ఊరుకునేది లేదు



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియాలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ తరతరాలుగా కుల వృత్తిని నమ్ముకొని బ్రతుకుతున్న తమపై ముస్లిం సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి తమ పొట్ట కొట్టడానికి ప్రయత్నించిన తరుణంలో గ్రామ పెద్దల మద్దతుతో వారు ఏర్పాటు చేస్తున్న హెయిర్ స్టైల్ షాపు ముందు ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపిన తమపై అక్రమ కేసులు పెట్టి కోర్టు నుంచి నోటీసులు పంపడాన్ని తీవ్రంగా ఖండించారు. సమాజంలోని ప్రతి కుటుంబంలో మనిషి పుట్టుక నుండి చావు వరకు తమని కుటుంబ సభ్యుడిగా ఆదరించే గొప్ప సంస్కృతి అనాదిగా కొనసాగుతుందని గుర్తు చేస్తూ ఇప్పటికైనా నాయి బ్రాహ్మణులకు సహకరించి హెయిర్ సెలూన్ షాపు ఏర్పాటు కార్యక్రమాన్ని విరమించుకోవాలని లేని యెడల గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు తమ కులవృత్తిని నిలిపి వేసి పెద్ద ఎత్తున నిరసన తెలుపుతామని హెచ్చరించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మున్సిపాలిటీ మూడో వార్డ్‌కి చెందిన పోతుల పల్లి కశమ్మ అనారోగ్యం కారణంగా ఈనెల 16 నాడు స్వర్గస్తులైనారు. ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కుకుడాల ఆంజనేయులు 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొంగరాల యేసురాజు, చిన్న, పొట్టేపాక ఏసు, దాసు కాశయ్య, నరేశ్, రవి,పాల్గొనడం జరిగింది

## స్వర్ణగిరిలో శోభాయమానంగా శ్రీవారి వసంతోత్సవం

భువనగిరి, మేజర్‌న్యూస్ : ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో శనివారం సందర్భంగా జల నారాయణ స్వామి వారికి మంగళహారతులు సమర్పించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.



### కాంగ్రెస్ సేవాదళ్ అధ్వర్యంలో

## కార్గిల్ అమరవీరులకు ఘనంగా నివాళులు

### - బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్



భువనగిరి, మేజర్‌న్యూస్ : కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా యుద్ధంలో ప్రాణాలు అర్పించిన అమరులకు యాదాద్రి - భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి పట్టణంలోని రైతు బజార్ ఎదురుగా ఉన్న అమరవీరుల స్థూపం వద్ద కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్వర్యంలో నివాళులర్పించిన కార్యక్రమంలో బర్రె జహంగీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో మాజీ మున్సిపల్ చైర్మన్ ఘనంగా ఇవాళ అర్పించి మాట్లాడుతూ భారత భూభాగాన్ని ఆక్రమించాలనుకున్న పాక్ కుట్రలను మన ఆర్మీ పరాక్రమణాన్ని రుచి చూపించి ఆపరేషన్ విజయ్ పేరిట కార్గిల్ నుంచి యుద్ధ బేరి మోగించి శత్రు సేనలను తరిమి కొట్టింది ఈ కార్గిల్ పోరులో 527 మంది భారత సైనికులు ఈ కార్గిల్ యుద్ధంలో వీర మరణం పొంది భారతదేశ పౌరసత్వాన్ని పాకిస్తాన్ కు భారత ఆర్మీ పరాక్రమాన్ని చూపించిన రోజు ఇది జరిగి శనివారంతో 26 ఏండ్లు పూర్తయ్యాయని సైనికులు చేసిన కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా సైనికుల సేవలను గుర్తు చేసుకుంటూ భువనగిరి మున్సిపల్ పట్టణంలోని రైతు బజార్ ఎదురుగా ఉన్న అమరవీరుల స్థూపం వద్ద వారికి పుష్పాంజలి ఘటించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుబంధ సంస్థల నాయకులతో కలిసి బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పాల్గొని కార్గిల్ వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పిట్టల బాలరాజ్ రాష్ట్ర సేవా కార్యదర్శి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్, మాజీ కౌన్సిలర్ డిఎన్ చారి, సేవాదళ్ నాయకులు డాకురి ప్రకాష్, ఎనగండ్ల సుధాకర్, నాగారం శంకర్,సిరికొండ శివకుమార్, గ్యాస్ చిన్న,గోనె గోపి, కుంచం రాజు, పడిగం శ్రీనివాస్, సుదర్శన్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## ప్రజలు స్వయం ప్రతి పత్తితో ఎదిగేలా ప్రభుత్వాలు పనిచేయాలి

### - మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

భువనగిరి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వాలు ప్రజలను ఉచితలకు అలవాటు చేయడం వ్యవస్థకు మంచిది కాదని, ప్రజలను స్వయం ప్రతిపత్తితో ఎదిగేలాగా, ప్రోత్సహించేలాగా ప్రభుత్వాలు పనిచేయాలని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. హర్యానా రాష్ట్రా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ భువనగిరి పట్టణంలోని బీజేపీ సీనియర్ నాయకులు పోతంశెట్టి రవీందర్ ఇంటికి వచ్చిన క్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఉటుకూరి అశోక్ గౌడ్ వారికి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అందరూ కలిసి మేలిసి పని చేస్తేనే పార్టీ ముందుకు వెళుతుంది అని అన్నారు. సమిష్టి కృషితో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన స్పష్టం వ్యక్తం చేశారు. సమాజంలో సమాజ సేవలు చేసి మంచి గుర్తింపు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నార్ల నర్సింగరావు, వేముల అశోక్, చందుపట్ల వెంకటేష్, చందా మహేందర్ గుప్తా, మాయ దశరథ, డి.లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, జనగాం కవిత నరసింహ చారి, నీలం రమేష్, మేడి కోటేష్, నల్లమాస వెంకటేష్, ఎండి మహమ్మద్, రత్నపురం శ్రీశైలం, రాళ్లబండి కృష్ణచారి, ఉడుత భాస్కర్, యట వెంకటేష్, కొల్లోజు సతీష్, కానుకుంట్ల రమేష్, కొలిచేలిమి మల్లికార్జున్, మంగు నరసింహారావు, రావుల సంతు, గాదె రాము తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపకుండా జాప్యం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

### - సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి




నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపకుండా రిజర్వేషన్ల పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ కాలం గడుపుతు జాప్యం చేస్తున్నారని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. శని వారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో జరిగిన జిల్లా కార్యదర్శి వర్గ సమావేశానికి హాజరై మాట్లాడుతూ 42 శాతం బిసి రిజర్వేషన్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేస్తామని రాష్ట్ర శాసనసభ, మంత్రి వర్గం ఆమోదించి గవర్నర్‌కు పంపారని, బిల్లుపై గవర్నర్ సంతకం కేంద్రానికి పంపినా చట్టం చేయకుండా కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేయడం దుర్మార్గం అన్నారు. కేంద్రానికి,రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన బిల్లుల ను పంపితే వాటిని ఆమోదించకుండా సంవత్సరాల తరబడి సమయంతో కాలయాపన చేయడం విడ్డూరం అన్నారు. ఆయా రాష్ట్రాల ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని బిల్లులు తయారు చేసి పంపితే, ఎందుకు ఆమోదించ డంలేదని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలు గడువు పూర్తయి రెండేండ్లు కావస్తున్నా నిర్లక్ష్యం చేయడం దుర్మార్గం ఆన్నారు. 42శాతం బిసి రిజర్వేషన్‌పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి,కేంద్ర ప్రభుత్వం వద్దకు ప్రతినిధుల బృందాన్ని తీసుకెళ్లి రిప్రెజెంటేషన్ చేయాలని కోరారు. సకాలంలో ఎన్నికలు జరగకపోవడం వల్ల స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం చెల్లించాల్సిన గ్రాంట్‌ను చెల్లించకపోవడంతో అనేక సమస్యలు పేరుకపోయాయని అన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో గ్రామాలు మురికి కూపాలుగా మారాయని,ప్రజలు అంటువ్యాధుల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.తక్షణమే స్థానిక సంస్థల పారిశుధ్యానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 28 న జరిగే రాష్ట్ర క్యాబినెట్‌లో ఎన్నికలు ఎప్పటిలోగా నిర్వహిస్తారో చర్చించి స్పష్టమైన ప్రకటన చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నారి అయిలయ్య, డి.మల్లేషం,బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, కందాల ప్రమీళ, సయ్యద్ హాశం,పాలడుగు ప్రభావతి,చిన్నపాక లక్ష్మినారాయణ, వి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కస్తూరిభ పాఠశాలను ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మండలం దుబ్బతండా నందు గల కస్తూరిభ గాంధీ బాలికల విద్యాలయం మాడుగులపల్లి స్కూల్ కాలేజ్‌ని ఆకస్మికంగా సందర్శించిన శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి హాస్టల్ పరిసరాలను, ఫుడ్ మెనూ పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. గత విద్యా సంవత్సరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. వారికి ఎలాంటి అవసరం ఉన్నా నన్ను సంప్రదించండి నేను ఎల్లపుడూ అందుబాటులో ఉంటా అని అన్నారు. అలాగే హాస్టల్‌లో నీటి సదుపాయం సరిగా లేదని తెలియజేయడంతో త్వరలో సమస్యని పరిష్కరిస్తామని అన్నారు.

# పెన్‌పహాడ్ వైద్యాధికారిగా రాజేష్



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : పెన్‌పహాడ్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా ధారావత్ రాజేష్ నాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించినారు. ఇప్పటివరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించిన డాక్టర్ స్రవంతి బదిలీపై మునగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళినారు. హెచ్‌ఇఓగా తాళ్లపల్లి వెంకన్న సోమవారం బాధ్యతలు స్వీకరించినారు. ఇప్పటివరకు హెచ్‌ఇఓగా విధులు నిర్వహించిన భూత రాజు చంద్రశేఖర్ రాజు బదిలీపై త్రిపురారం ఎన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ అయినారు. సూపర్వైజర్‌గా పూలమ్మ కాసర్బాద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి రానున్నారు. డిఎంహెచ్‌ఓ జిల్లా కార్యాలయం నుండి పెన్ పహాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్‌గా వెంకయ్య రానున్నారు అని ఆయన తెలిపినారు.

# ఆలేరు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆలేరు నియోజకవర్గంలోని యాదగిరిగుట్ట మండలంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మండలంలోని దాతారుపల్లి, రాళ్ల జనగాం, జంగంపల్లి, సైదాపురం, మల్లాపురం, మాసాయిపేట, గౌరాయపల్లి, కాచారం, సాధువెల్లి గ్రామాలలో సిసి రోడ్లు, అంగన్ వాడీ భవనాలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఎమ్ఎన్ఆర్‌ఈజిఎస్, సిఆర్ఆర్-ఎస్సిపి, ఎమ్మెల్సీ నిధులతో ఈ అభివృద్ధి పనులు చేయనున్నట్లు అయిలయ్య తెలిపారు. ప్రజాపాలన 20 నెలలలో సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు అనేక హామీలను నెరవేర్చామని, బిఆర్ఎస్ హయాంలో పేదలకు ఇండ్లు కూడా ఇవ్వలేదని కానీ ప్రజాపాలనలో అర్హులైన పేదలందరికీ నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని పేర్కొన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల గుర్తింపులో కుల, మత, పార్టీలకు అతీతంగా కేవలం నిరుపేదలను మాత్రమే గుర్తించి ఇండ్లు మంజూరు చేశామన్నారు. వారంలో రెండు రోజులు మార్నింగ్ వాక్ ద్వారా నియోజకవర్గంలోని ప్రతీ గ్రామం, పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని పరిశీలించడం జరుగుతుందని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రుల సహకారంతో ఆలేరు నియోజకవర్గాన్ని వేల కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తున్నామని, ఇంటిగ్రేటెడ్ పాఠశాల, మెడికల్ కళాశాల శంకుస్థాపన, వేద పాఠశాలకు ముగ్గు పోయడం లాంటి అనేక అభివృద్ధి పనులతో ఆలేరును ముందు వరుసలో ఉంచచుతున్నామని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలే గాక పేదలకు సన్నబియ్యం కూడా ఇస్తున్నామని తెలిపారు. గత బిఆర్ఎస్ హయాంలో పేదలకు రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, కానీ కాంగ్రెస్ హయాంలో ప్రతీ పేదవాడికి రేషన్ కార్డులు మంజూరు చేశామని అన్నారు. గత పదేళ్లుగా ఆగం అయిన ఆలేరును అభివృద్ధి పథంలో నడిపించడమే ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంగ సత్యనారాయణ, మాజీ ఎంపిపి చీర శ్రీశైలం, సీనియర్ నాయకులు దుంబాల వెంకట్ రెడ్డి, బీర్ల శంకర్, గుండ్లపల్లి భరత్ గౌడ్, బందారపు భిక్షపతి, కళ్లెం జహంగీర్ గౌడ్, ముక్కెర్ల మల్లేష్ యాదవ్, లక్ష్మణ్, పన్నీరు వీరేశం, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు వైద్య సేవలు అందించడం శుభ పరిణామం

### - అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



భువనగిరి, మేజర్ న్యూస్ : భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్, చాలా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించు పల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా 122వ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని భువనగిరి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు నిర్వహించినట్లు శ్రీ ఆర్కే హాస్పిటల్ అధినేత జాతీయ వైద్యరత్న అవార్డు గ్రహీత డాక్టర్ చావా రాజ్ కుమార్ తెలియజేశారు. ఈ వైద్య శిబిరాన్ని శ్రీ ఆర్కే హాస్పిటల్, కామినేని హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ రాజలింగం చొరవతో మున్సిపల్ సిబ్బంది కొరకు భువనగిరి మున్సిపల్ కార్యాలయం నందు నిర్వహించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరం నందు అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు, మున్సిపల్ కమిషనర్ రామలింగం, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ వైద్య శిబిరం నందు మున్సిపల్ సిబ్బందికి డాక్టర్ చావా రాజ్ కుమార్, డాక్టర్ చావా అశ్లేష, కామినేని హాస్పిటల్ సిబ్బంది గంగాధర్ మరియు వారి బృందం ఆధ్వర్యంలో బిపి, షుగర్, న్యూరోపతి, బిఎండి, ఈసీజీ, 2డి ఇకో పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరం నందు కార్డియాలజిస్ట్, గైనకాలజిస్ట్, డెర్మటాలజిస్ట్, ఆర్థోపెడిక్, జనరల్ ఫిజీషియన్, డెంటిస్ట్ డాక్టర్లచే సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమగు మందులను ఉచితంగా పంపిణీ చేశారు.

# రైతులకు సకాలంలో ఎరువులు అందాలి



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : రైతులకు ఎరువులు సకాలంలో అందేలా చూడాలని డిసిఓ పద్మ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పిల్లలమర్రి ఎరువుల గోడౌన్ సందర్శించి మాట్లాడారు. రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఉదయం 8 గంటల లోపే షాపులు తెరువాలని సూచించారు. జిల్లాలో ఎంత ఎరువులు అలాట్‌మెంట్ ఉంది రైతులకు ఏ మేరకు విక్రయించారు, ప్రస్తుతం ఎంత అందుబాటులో ఉందనే వివరాలను వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పిఐసి అసిస్టెంట్ రిజిష్టర్ బి అంజయ్య, సంఘ సెక్రటరీ జె శ్యాంసుందర్ రెడ్డి, సంఘ సిబ్బంది వి వెంకట్‌రెడ్డి, వెంకటేష్, వెంకన్న, నవకాంత్, నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

# అహంకారం తగ్గని మాజీ ఎమ్మెల్యే కేటీఆర్

## - ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి జిల్లా బ్యూరో



అసెంబ్లీ సీఎల్పీ మీడియా హాల్లో భువనగిరి ఎమ్మెల్యే కుమ్మం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతు కేటీఆర్ అడ్డగోలుగా ప్రేలాపనలు చేస్తున్నాడు అని, ముఖ్యమంత్రి, మంత్రులు, నాయకులు, ఐఎఎస్‌లు, పోలీసులు ఎవరినీ వదలకుండా ఇష్టాను సారంగా మాట్లాడుతున్నాడుఅని అన్నారు. ముఖ్యమంత్రి పైన సభ్యత, సంస్కారం లేకుండా కనీస గౌరవం ఇవ్వకుండా విమర్శలు చేస్తున్నాడుఅని, పోలీసులు వెధవలు, పశువులా, మనుషులా, అన్నం తింటున్నారా లేక గడ్డి తింటున్నారా అని కేటీఆర్ దూషించాడు ఆయన అవివేకానికి నిదర్శనం అని అన్నారు. కేటీఆర్ తీరు తెలంగాణ ప్రజలు తలవంచుకునేలా ఉందిఅని,కేసీఆర్ అధికారంలో ఉన్న పదేళ్ల పాటు పనిచేసింది ఇదే పోలీసులు అన్న విషయాన్ని మరిచిపోతున్నారు అని తెలిపారు. తమ హయాంలో పోలీసులు, అధికారులను మెచ్చుకున్న కేటీఆర్ ఇప్పుడు దూషిస్తున్నాడు. అసెంబ్లీలో చిత్తుగా ఓడిపోయారు. పార్లమెంటు ఎన్నికల్లో జీరో చేశారు ప్రజలు అయినా అహంకారం తగ్గలేదు అని అన్నారు.అవినీతి డబ్బుతో కేటీఆర్‌కు అహంకారం పెరిగిపోయింది అని, అవినీతి డబ్బు మదంతో కేటీఆర్ మాట్లాడుతున్నాడు. కేటీఆర్ తన తీరు మార్చుకోకపోతే కాంగ్రెస్ కార్యకర్తలు తగిన బుద్ధి చెపుతారు. కుటుంబంలో గొడవలతో కేటీఆర్ అసహనంలో ఉన్నాడుఅని, ఒక వైపు చెల్లె, మరో వైపు బావ కేటీఆర్‌ను చికాకుపెడుతున్నారు అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టడానికి సీఎం పైన కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడు.రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సజావుగా సాగిపోతున్నాయి. ఇందిరమ్మ, రేషన్ కార్డు లాంటి కార్యక్రమాలతో కేటీఆర్‌కు భయం పట్టుకుంది. స్థానిక సంస్థల్లో మెజార్టీ స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుంటుంది. ఫ్యూచర్ సిటీ రోడ్డు కాంట్రాక్ట్ పైన కేటీఆర్ అనవసరంగా విమర్శలు చేస్తున్నాడు. కాంట్రాక్టర్లు అన్ని పార్టీలో ఉన్నారు. ఎవరు ఎక్కువ బిడ్ దాఖలు చేస్తే వాళ్లకే టెండర్ వస్తుంది.ఫ్యూచర్ సిటీ రోడ్డు టెండర్ నిబంధనల ప్రకారం ఇచ్చాం. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కలెక్టర్లతోని కాళ్లు మొక్కించుకున్నాడు.గద్దర్ లాంటి వారిని ప్రగతి భవన్ గేట్ దగ్గర నిలబెట్టాడు వ్యక్తి అని అన్నారు. రానున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఎన్నికలలో కూడా తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించినారు.

# బోనమెత్తిన పాఠశాల విద్యార్థినీలు

ఆత్మకూర్(ఎం), మేజర్‌న్యూస్ ః గ్రామ దేవతలైన ఎల్లమ్మ తల్లి, ముత్యాలమ్మ తల్లి, పోచమ్మ తల్లి, మైసమ్మ తల్లి దేవతలకు సరస్వతీ విద్యాలయం ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన విద్యార్థినీలు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తౌర్ర విష్ణు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అమ్మవారి, పోతరాజు వేషధారణలతో గ్రామంలో వర్షాలు బాగా కురువాలని పాడిపంటలు పచ్చగా కలకలలాడాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఊరేగింపుగా గ్రామ దేవతలకు బోనాలు సమర్పించినట్లు వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పంజాల నర్సయ్య మాట్లాడుతూ బోనాల పండుగ విశిష్టతను, పండుగల ఆవశ్యకతల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఐలయ్య, చెరుకు విష్ణు, యాసీన్, సుధాకర్, లలిత, సంతోష, మహేశ్వరి, సంధ్య, మాధవి, గంగ, లక్ష్మి, ఉపేంద్ర, రేణుక, లావణ్య, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకపోవాలి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ పథకాలను ప్రజల్లోకి తీసుకోవాలని మండల బిజెపి పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి మధు అన్నారు. శనివారం భారతీయ జనతా పార్టీ పెన్‌పహాడ్ మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల పై ముఖ్య కార్యకర్తల అవగాహన సదస్సు బిజెపి మండల అధ్యక్షులు తాళ్లపల్లి మధు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు చల్లపమల్ల నరసింహ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీకి బలోపేతం కలిగించే కీలక అవకాశంగా ఉపయోగించుకోవాలి అన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతీ ఓటును గెలవాలంటే కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి పార్టీ విధానాలు, అభివృద్ధి కృషిని నిక్షిప్తంగా వివరించాలి అని అన్నారు. ప్రజల మద్దతును పొందే మార్గం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి చేకూర్చడమే అని ఆయన స్పష్టం చేశారు. ఇందులో భాగంగా, ఆయుష్మాన్ భారత్, ఉచిత వైద్యం, ఉజ్జ్వలా యోజన గ్యాస్ కనెక్షన్లు, ఆవాస్ యోజన ఇళ్ల నిర్మాణం, హర ఘర్ జల్ తాగునీటి సరఫరా వంటి పథకాలు దేశంలోని కోటి మందికి పైగా లబ్ధి చేకూర్చినట్లు గుర్తు చేశారు. కార్యకర్తలు సాధారణ ప్రజల జీవితాల్లో చోటుచేసుకున్న మార్పులను నిస్సంధేహంగా ప్రజలకు వివరించాలి అని ఆయన సూచించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు తాళ్లపల్లి మధు, నెమ్మది నరేష్, రాపర్తి వెంకన్న, తూముల సాయి, ప్రసాద్, బోలిశెట్టి పిచ్చయ్య, గుడపురి శ్రీనివాస్, చామకూరి వెంకటేష్, బొంత ఉపేందర్, జనార్దన్ చారి, చెనగాని సతీష్, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, గాంధీ, ప్రవీణ్, శ్రీకాంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టాల పై అవగాహనతో ఉజ్వల భవిష్యత్తు

## - విద్యార్థులు నేరాల జోలికి వెళ్ళవద్దు

## - మండల న్యాయ సేవాధికార సంస్థ అవగాహన సదస్సు జూనియర్ సివిల్ జడ్జి సయ్యద్ ఉమర్

కోదాడ, మేజర్‌న్యూస్ : విద్యార్థులు న్యాయ సేవల పై అవగాహన పెంచుకొని చదువుపై దృష్టి సారించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సయ్యద్ ఉమర్ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలో రేస్ ఐఐటి, మెడికల్ బాలికల కళాశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశ నుండి చట్టాలపై అవగాహన పెంచుకుంటే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని, ముఖ్యంగా కళాశాలలో యువత ఏమాత్రం తప్పటడుగు వేసిన భవిష్యత్తులో జీవితం అంధకారంగా మారుతుందని అన్నారు. చట్టాలు, ఉచిత న్యాయ సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ర్యాగింగ్, మాదకద్రవ్యాల వినియోగం, ఫోక్సో చట్టాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకట రెడ్డి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నరసయ్య, సీనియర్ న్యాయవాది గట్ల నర్సింహారావు, టి.సీతారామరాజు, చలం, దొడ్డ శ్రీధర్, జానీపాషా, కె.శరత్ కుమార్, ఆవుల మల్లిఖార్జున్, ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, మండవ మధు, శివశంకర్ దుర్గాప్రసాద్, పారా లీగల్ వాలంటీర్లు, మండల లీగల్ సర్వీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# చిట్యాల హైస్కూల్లో మొక్కలు నాటిన బిజెపి నాయకులు



చిట్యాల, మేజర్‌న్యూస్ : భారత ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి చిట్యాల పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 సంవత్సరాల నరేంద్ర మోడీ పాలనలో పేద ప్రజలకు ప్రతి ఒక్కరికి ఐదు కిలోల బియ్యం చొప్పున పంపిణీ చేసినట్లు తెలిపారు. వ్యవసాయ రంగానికి, విద్య వైద్య రంగానికి పెద్దపీట వేశారన్నారు. పేదవారికి పక్కా గృహ నిర్మాణ కార్యక్రమం చేపట్టినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్, బిజెపి నాయకులు నకిరేకంటి మొగులయ్య, చికిలంమెట్ల అశోక్, కన్నెబోయిన మహాలింగం, గంజి గోవర్ధన్ జయరపు రామకృష్ణ, ఖమ్మం పాటి సతీష్, పాలకూరి వెంకన్న, పల్లె వెంకన్న, హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రవరం మహేష్ మృతికి సంతాపం తెలిపిన సిపిఎం నాయకులు



చిట్యాల, మేజర్‌న్యూస్ : శివనేనిగూడెం గ్రామ సిపిఎం పార్టీ సభ్యులు,భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు కా, రుద్రవరం మహేష్ (48) అనారోగ్యం కారణంగా మరణించటం పట్ల సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.హైదరాబాద్ గాంధీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శనివారం మహేష్ మృతి చెందినట్లు తెలిసి, వారు శివనేనిగూడెం లోని ఆయన మృతదేహం పై ఎర్ర జెండా కప్పి, పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహేష్ మరణం సిపిఎం పార్టీకే కాకుండా భవన నిర్మాణ కార్మిక సంఘానికి తీరని లోటని అన్నారు.మహేష్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.మహేష్‌కు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ,మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు యాదయ్య,జిట్ట స్వామి, మేడి సుగుణమ్మ, గ్రామ శాఖ కార్యదర్శి పాలమాకుల అర్జున్, నాయకులు గుండాల యాదయ్య, చొప్పరి లింగయ్య, వెంకట్ రెడ్డి, శేఖర్ రెడ్డి, శంకరయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలతో బురదమయమైన పలు గ్రామాల్లోని వీధులు



కోదాడ, మేజర్‌న్యూస్ : గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు నియోజకవర్గం లో పలు గ్రామాలలో అసౌకర్యంగా ఉన్న వీధుల్లో నీరు నిలిచి బురదమయంగా మారాయి. దీంతో వీధుల ప్రజలు బురద నీటిలోనే నడవవలసిన పరిస్థితి ఏర్పడింది. కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో పీర్ల సావిటి సెంటర్ ముంద్ర సీతయ్య వీధిలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం లేక డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో డ్రైనేజీ నీరు, వర్షపు నీరు రోజుల తరబడి సీసీ రోడ్డు పైన నిలిచిపోవడంతో బురదగా మారి బయటకు వెళ్లాలంటే ఎన్నో ఇబ్బందులు పడవలసి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకువెళ్లిన తమ బాధను పట్టించుకోవడం లేదన్నారు. రాత్రి వేళలో వీధిలో నడవాలంటేనే భయంగా ఉందని దోమలు, దుర్వాసనతో జ్వరాలు, అనేక వ్యాధులు చుట్టుముట్టి అనారోగ్యం బరిన పడుతున్నామని తమ ఆవేదనను అర్థం చేసుకొని సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సహాయ సహాకారాలు అందిస్తా



హుజూర్ నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాల కల్పనకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని బూరుగడ్డ మాచవరం గ్రామానికి చెందిన యరగాని నాగరాజు అన్నారు. శనివారం మండలంలోని బూరుగడ్డమాచవరం ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు షూస్, టై, బెల్ట్‌లను ఆయన ఎంఈవో సైదానాయక్,హెచ్‌ఎంలు శ్రీనివాస్‌రెడ్డి , పద్మ, నరసింహారావులతో కలసి పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా నాగరాజు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల కోరిక మేరకు విద్యార్థులకు షూస్,బెల్ట్, టైలు పంపిణి చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల వారి ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి అధ్యక్షతన సరికొప్పుల నాగేశ్వరరావు ఆర్థిక సహకారంతో హరిహర వీరమల్లు సినిమా విజయవంతం అయిన సందర్భంగా శనివారం పట్టణంలో అల్పాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగుతాయి అన్నారు. కార్యక్రమంలో కొణతం సీతారాంరెడ్డి, బట్టు మధు, చల్లా ప్రభాకర్‌రెడ్డి, షేక్ యూసూఫ్, సూరిబాబు, గుండా సత్యనారాయణ, పూర్ణచంద్రారెడ్డి, రామ స్వామి,లీలా శ్రీను, చిత్రం విశ్వనాథ్, మూలగుండ్ల వెంకటరెడ్డి, బసవ కోటేశ్వరరావు,బాల వెంకటే శ్వర్లు, చిలకరాజు శ్రీను, ధనుంజయనాయుడు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్వీ రాష్ట్ర సదస్సుకు తరలివెళ్లిన బిఆర్ఎస్వీ నేతలు



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి,బిఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు న రసింహారెడ్డి పిలుపు మేరకు హైదరాబాద్‌లో ఉప్పల్‌లో జరిగే బిఆర్ఎస్వీ రాష్ట్ర స్థాయి సదస్సుకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు ఆధ్వర్యంలో బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు పల్లెపంగు నాగరాజు ఆధ్వర్యంలో శనివారం పట్టణానికి చెందిన బిఆర్ఎస్వీ నాయకులు తరలివెళ్లారు. కార్యక్రమంలో బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు రాపోలు నవీన్‌కుమార్, రామ్ సైదులు, ఇంజమూరి రాజేష్, భాస్కర్, పెరుమాళ్ల సతీష్, జనిగ సందీప్, భార్గవచారి, జనిగ వినయ్,సాయి,రాజశేఖర్‌రెడ్డి, రాము, టోనీ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఆగష్టు 12న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే ఆ సంఘం రాష్ట్ర రెండో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు మంజూరు చేయడంతో పాటు కోర్టులో పెండింగ్‌లో ఉన్న ఇంటి స్థలాల విషయమై ప్రభుత్వం న్యాయ నిపుణులతో చర్చించి ఇంటి స్థలాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టులపై జరుగుతున్న బెదిరింపులు, దాడులకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం జర్నలిస్టుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సుక్క అశోక్, నాయకులు ఒగ్గు సోమయ్య, వసుకుల జయరాజు, వల్దాస్ ప్రవీణ్, మామిడి శ్రవణ్ కుమార్, కనుకు రవి, పల్లెటి నాగార్జున, మీసాల నాగయ్య, దర్శనం శేఖర్, బొల్లికొండ సతీష్, పడిసిరి వెంకట్, నందిపాటి సైదులు, సాయి, గోపాల్‌దాస్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ 4వ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

**– జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగొని గాలయ్య**



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః వలిగొండలో జులై 29న నిర్వహించే సిపిఐ భువనగిరి జిల్లా మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగొని గాలయ్య పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో మహాసభ కరపత్రం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రజసమస్యల పరిష్కరంకై సిపిఐ ప్రజాపొరాటాలు నిర్వహిస్తునట్లు తెలిపారు. పెండింగ్ ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని, ప్రభుత్వ పథకాలు ప్రజలందరికి అందించాలని కోరారు. మహాసభకు అన్ని మండలాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లే శేఖర్ రెడ్డి , మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, పి శంకర్, యు రామలింగం, కె వెంకటేష్, ఆర్ నర్సింహ,బి సుధాకర్, డి అంజయ్య, ఆర్ అంజయ్య, ఎన్ బిక్షపతి, కె పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో జులై 29న జరిగే సిపిఎం జిల్లా శిక్షణ శిబిరంని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గంగదేవి సైదలు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో పాల్గొని మాట్లాడుతూ.. కేంద్రంలోని మోది ప్రభుత్వం ఆధునిక కాలంలోను సమాజాన్ని తిరోగమనం వైపు తీసుకెళ్తున్నట్లు తెరలిపారు. మతొన్మాద శక్తులు రాజ్యంగం పై దాడులు చేస్తు దేశాన్ని అన్ని విధాల అదోగతి చేస్తున్నట్లు ఆరొపించారు. కార్యకర్తల త్యాగాలు, పొరాటలపై నిర్మితమైన చరిత్రను గుర్తు చేశారు. పార్టిని బలోపేతం దిశగా కార్యకర్తలను నిర్మాణం చేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న జిల్లా శిక్షణ శిబిరంకి హజరు కావలని కోరారు.

# నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామెల్



తిరుమలగిరి మేజర్ న్యూస్ ః తిరుమలగిరి మండలంలోని రాఘవపురం గ్రామంలో ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధులతో దాదాపు 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోని గ్రామాల అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. జలాల్‌పురం, సిద్ది సముద్రం తండా గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ భవనాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎల్సోజు చామంతి నరేష్, ఎంపిడిఓ లాజర్, వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్, సుంకరి జనార్ధన్, అబ్బాస్, సుధాకర్, దాచేపల్లి వెంకన్న, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ ఆత్మీయ సమ్మేళనం"

ఆత్మకూరు ఎం, మేజర్‌న్యూస్ : మండలంలో కూరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్ ఉద్యోగ విరమణ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ శాస మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి ఉద్యోగ విరమణ పొందిన మిర్యాల దామోదర్‌ని శాలువాలతో పూలమాలలతో సన్మానించారు. అనంతరం అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలో ఉపాధ్యాయులు, లెక్చరర్లు నేర్పిన విద్య సమాజంలో దేశానికి ఎంతోమంది మేధావులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు ప్రతి ఒక్కరూ రుణపడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యూటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి, హెచ్ సియు హెచ్‌ఓడి తెలుగు డా,పిల్లలమర్రి రాములు,యాదాద్రి జిల్లా విద్యశాఖధికారి కె,సత్యనారాయణ, ఆత్మకూరు మండల విద్యఅధికారి కె, మహాదేవరెడ్డి, విజ్ఞాన దర్శిని ఫౌండర్ అధ్యక్షులు తాటి రమేష్,కడారి సాంబశివుడు, టిఎస్ యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి, మెతుకు సైదులు,రాష్ట్ర కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు మిర్యాల దామోదర్, జిల్లా ఉపాధ్యక్షులు అక్కెనపల్లి వెంకటాచారి,టి ఎస్ యూటిఎఫ్ ఆత్మకూరు శాఖ అధ్యక్షులు ఎ,ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి,డి.రవి, పిఆర్టీయూ అధ్యక్షులు యం.లక్ష్మణ్, డిటిఎఫ్ అధ్యక్షులు ఎస్.అశోక్ రెడ్డి,టియూపిఎస్ అధ్యక్షులు కె.శ్రీధర్ కూరెళ్ల తాజా మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య మాజీ వైస్ ఎంపీపీ, భాషబోయిన పద్మ పాపయ్య ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### విద్యార్థులు పట్టుదలతో క్రమశిక్షణతో

# విద్యాభ్యాసం నేర్చుకుని ఉన్నత స్థాయిలో ఎదగాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతు రావు





తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనంతోపాటు ఉపాధ్యాయులు విద్యార్థులకు సబ్జెక్టుల పై అవగాహన పెంచాలని, క్రమశిక్షణతో పట్టుదలతో విద్యాభ్యాసం నేర్చుకుని ఉన్నత స్థాయిలో ఎదగాలని, జిల్లా కలెక్టర్ హనుమంతు రావు అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలలో టీచర్ల రిజిస్టర్ పరిశీలించి మొత్తం ఎంతమంది అని అడిగి తెలుసుకొని ఎంత మంది గైర్హాజరు అయ్యారని రిజిస్టర్ ను పరిశీలించారు. ఉపాధ్యాయులు ఎవ్వరు గైర్హాజరు కాకుండా విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివించాలన్నారు. ఈ విద్యా సంవత్సరంలో కొత్త అడ్మిషన్స్ ఎన్ని వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల పై తల్లిదండ్రులకు పిల్లల భవిష్యత్తు పై నమ్మకం పెరిగిందన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం కింద విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించి మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని అడిగి తెలుసుకుని మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం అందించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా విద్యార్థులకు భోజనం వడ్డించి రుచికరంగా ఉంటున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సకల సదుపాయాలను వినియోగించుకుంటూ భవిష్యత్తు తరాలకు నీచెందుకు ఆదర్శంగా నిలవాలని ఆయన సూచించారు. అనంతరం తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణం పనులు వేగంగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు తెలిపారు. బేస్మెంట్ లెవల్ పూర్తయిన వారు పిల్లర్ లు వేసి త్వరగా స్లాబ్ లెవల్ పూర్తి చేయాలన్నారు. డబ్బులు విషయంలో లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని వివిధ దశలో పనులు పూర్తి చేసిన వెంటనే మీ అకౌంటులలో డబ్బులు జమ అవుతాయన్నారు.ఒకవేళ నిర్మాణ పనులకు డబ్బు లేకపోతే మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకొని నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం అవసరమైన మెటీరియల్‌ను తక్కువ ధరకు ఇచ్చేందుకు మండలాల్లో షాపుల యాజమాన్యులతో, మేస్త్రీలు తక్కువ ధరకు చేసేందుకు మండలాల వారీగా కమిటీలు వేశామని అన్ని సదుపాయాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుంటూ ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. వర్షాకాలం మొదలవుతున్నందున నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసుకుని మంచి రోజులు చూసి గృహప్రవేశాలు చేపట్టాలన్నారు. గ్రామంలో లబ్ధిదారులకు ఇసుక, మట్టి తదితర అవసరమైనవి కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

## ఎమ్మెల్యే మందుల సామేల్



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ ః రేషన్ కార్డుల పంపిణి నిరంతర ప్రక్రియ అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. శనివారం తిరుమలగిరి మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హల్‌లో జరిగిన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని లబ్దిదారులకు రేషన్ కార్డులు పంపిణి చేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఇటీవల తిరుమలగిరి మండల కేంద్రంలో జరిగిన సీఎం భహిరంగ సభను మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలలో సీఎం, మంత్రులు మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. ఉచిత బస్సు ప్రయణం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 500 రూ.లకు గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, లాంటి పథకలు మహిళలకు అవకాశం కల్పిస్తున్నా రని అన్నారు. హుజూర్‌నగర్‌లో పేదలకు సన్న బియ్యం పంపిణి కార్యక్రమం నిర్వహించారాని, ఆ సన్నబియ్యం పంపిణికి గుర్తింపు పత్రం రేషన్ కార్డులు ఉండాలని తుంగతుర్తి నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణి ప్రారంభోత్సవం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అనంతరం సీఎం ఆర్ చెక్కుల పంపిణి చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సొజు చామంతి నరేష్, పిఎసిఎసి చైర్మన్ పాలేపు చంద్రశేఖర్, ఎంపీడీఓ లాజర్, డిటి జాన్ మహ్మద్, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిని కలిసిన బుట్టెంగారి మాధవ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఆర్థికంగా బలహీన వర్గాలకు ఈడబ్ల్యుఎస్ కమిషన్ మరియు కార్పొరేషన్ ఏర్పాటు కోసం ఆగస్టు 19, 20 తేదీల్లో ఢిల్లీలో జరగనున్న "చలో ఢిల్లీ" కార్యక్రమానికి రావాలని శనివారం రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టెంగారి మాధవ రెడ్డి హైదరాబాద్‌లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డిల గళాన్ని వినిపించేందుకు రెడ్డిలు అంతా ఆగస్టు 19, 20 తేదీలలో ధర్నా చౌక్, ఢిల్లీ వద్దకు రావాలని పిలుపునిచ్చారు. మన హక్కుల కోసం మన ఐక్యతకు నిదర్శనం కావాలని కోరారు. ఆయన వెంట రెడ్డి జాగృతి సభ్యులు ఉన్నారు.

# లైసెన్స్ సర్వేయర్స్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ అమలు ః జిల్లా ఎస్పీ



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః లైసెన్స్ సర్వేయర్ ఎగ్జామ్స్, మాజీ విఆర్ఓ, విఆర్ఏ లకు గ్రామ పాలన ఆఫీసర్స్ (జిపిఓ) ఎగ్జామ్ సూర్యాపేట పట్టణ ఎస్‌వి డిగ్రీ కళాశాల కేంద్రం వద్ద 163 బిఎన్ఎస్ఎస్ 2023 సెక్షన్ విధించినట్లు జిల్లా ఎస్పీ నరసింహ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తేది.27.07.2025 ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష జరుగు సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసివేయాలని, పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమ్మిగూడవద్దని, పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

# భూ భారతి రికార్డులను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులో భాగంగా శనివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయానికి వచ్చిన దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి దరఖాస్తులకు నోటీసులు ఇచ్చే ప్రక్రియ ఈనెల 27వ తేదీలోపు పూర్తి చేయాలన్నారు. కార్యాలయంలో సిబ్బందితో మాట్లాడి సకాలంలో దరఖాస్తుల నుండి రెవెన్యూ రికార్డులతో విచారణ సరిగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రకాష్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# యూరియా, డిఏపికి కొరత లేదు

## రైతులకి ఎంఆర్‌పికే ఎరువులు విక్రయించాలి

## ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రత్యేక అధికారి అనిత రామచంద్రన్

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః యూరియా, డిఏపి కి జిల్లాలో కొరత లేదని సరిపోను నిల్వలు ఉన్నాయని ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రత్యేక అధికారి అనిత రామచంద్రన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్‌తో కలిసి సూర్యాపేట పట్టణంలోని మార్కెట్‌లోని రుక్మధార్ ఎరువుల దుకాణంను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ దుకాణదారులు ఎంఆర్‌పి ధరలకే ఎరువులు విక్రయించాలని ఆదేశించారు. ఈపాస్ మిషన్ ద్వాలా నిల్వలను పరిశీలించారు. రైతులు ఏ రకం విత్తనాలు కొనుగోలు చేశారని యజమానిని అడగగా సన్న రకం ఎక్కువ కొనుగోలు చేశారని తెలిపారు. షాప్‌లో ఉన్న యూరియా, డిఏపి నిలువలను పరిశీలించారు. ఎడవెల్లి గ్రామానికి చెందిన బాను అను రైతుని మీకు ఎన్ని ఎకరాలు ఉంది, ఏ పంట వేశారు, ఎకరానికి ఎంత యూరియా ఉపయోగిస్తున్నారని అడగగా 3 ఎకరాల వరి పంటకు 6 యూరియా బస్తాలు ఉయోగిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సందీప్, అధికారులు పాల్గొన్నారు.

